క్లుప్తంగా

పార్టీ బలోపేతానికి కృషి

మున్సిపల్ చైర్‌పర్సన్ హేమలత

తుక్కుగూడ: తుక్కుగూడ మున్సిపాలిటీలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని తుక్కుగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ బరిగెల హేమలత పేర్కొన్నారు. బుధవారం పుర కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారితో దశరథ్‌నాయక్

కడ్తాల్: బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సరియా నాయక్‌తో పాటు, పలువురు నాయకులు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్ సమక్షంలో బుధవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దశరథ్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌పై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని, అందుకే ఇతర పార్టీల నుంచి వలసలు ఊపందుకున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు తులసీరాం, భూనాథ్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు పాండు, రమణ, రమేశ్, శ్రీను, సోమ్లా, దశరథ్, శ్రీను, దేవా, రాజు, కిరణ్ తదితరులు ఉన్నారు.

రద్దీకి అనుగుణంగా సౌకర్యాలు కల్పించండి

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

కొత్తూరు: జేపీదర్గా ఉర్సు ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు, వక్ఫ్ బోర్డు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం దర్గాలో నిర్వహించిన గుసూల్-ఏ-షరీఫ్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో కలిసి బాబాకు చాదర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్సవాలకు వచ్చే భక్తుల రద్దీకి అనుగుణంగా వసతులు కల్పించాలని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ గణేశ్, నాయకులు సత్యానారాయణ, శ్రీనివాస్‌గౌడ్, అజయ్‌నాయక్, మిట్టునాయక్, యాదగిరి, గోపాల్, రామ్‌నాయక్, శివచారి తదితరులు పాల్గొన్నారు.

నల్లపోచమ్మకు బోనాలు

చేవెళ్ల/మొయినాబాద్: నల్లపోచమ్మ బోనాల పండుగ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనంతో.. డప్పుచప్పుళ్ల నడుమ, పోతురాజు విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లారు. చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యంగా బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.

అంబేడ్కర్ కాలనీలో..

చేవెళ్ల అంబేడ్కర్ కాలనీలో రేణుకా ఎల్లమ్మ బోనాలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనంతో ఊరేగింపుగా వెళ్లి, అమ్మవారికి నైవేద్యంగా బోనం సమర్పించారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండలంలోని పెంజర్ల గ్రామం అనంత పద్మనాభస్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించిన గోదాదేవి కల్యాణోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దైవచింతనతో ప్రతి ఒక్కరు సన్మార్గంలో పయనిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అనితారెడ్డి, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, దయానంద్‌గుప్తా, శేఖర్‌రెడ్డి, నర్సింహ్మ, కృష్ణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

హస్తినాపురం: డివిజన్ పరిధి వివిధ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. బుధవారం ఆమె వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని చాలా ప్రాంతాల్లో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని వాటి ఏర్పాటు కోసం అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో స్థానికులు భాగస్వాములు కావాలన్నారు. కార్పొరేటర్ వెంట పలు కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

వివరాలు సమగ్రంగా సేకరించాలి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మీ



తుక్కుగూడ: మాట్లాడుతున్న చైర్‌పర్సన్ హేమలత

- లబ్ధిదారుల ఎంపికపై అధికారులకు అవగాహన
- నేటి నుంచి 20వరకు సర్వే

మహేశ్వరం: లబ్ధిదారుల ఎంపికపై అధికారులు సర్వేను సమగ్రంగా చేపట్టాలని మహేశ్వరం నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మీ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ కార్యాలయంలో సంక్షేమపథకాలకు సంబంధించిన వివరాలు, చేపట్టబోయే సర్వేపై గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....గురువారంనుంచి 20వ తేదీ వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాలకు సంబంధించిన అర్హుల ఎంపిక సర్వేను సమగ్రంగా చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ నెల 21 నుంచి 25 వరకు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అర్హుల జాబితా ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ సైదులు, డిప్యూటీ తహసీల్దార్ నవత, ఎంపీఓ రవీందర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి నాగమణి, ఉపాధి హామీ పథకం ఏపీఓ పరిమళ, సూపరింటిండెంట్ జయశ్రీ, గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాల్లో..

నేటి నుంచి 20 వరకు గ్రామాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక కోసం సర్వే చేపట్టాలని కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంపీడీఓ సమావేశ మందిరంలో గ్రామ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...లబ్ధిదారుల ఎంపికలో చేపట్టబోయే ఫీల్డ్ సర్వేలో అధికారులు వివరాలను సమగ్రంగా సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుధారాణి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి వార్డు సభలు

తుక్కుగూడ: ఇందిరమ్మ ఆత్మీయ భరసా కింద అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం గురువారం నుంచి మున్సిపాలిటీ వ్యాప్తంగా వార్డు సభలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ బరిగెల హేమలత తెలిపారు. బుధవారం పుర కార్యాలయంలోని సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఈ సభల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ కోసం అర్హులను గుర్తించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ.వాణి, వైస్ చైర్మన్ బి.వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు యాదగిరిరెడ్డి, శివకుమార్, పద్మ, విలాస్, రవినాయక్, రాజు, మేనేజర్ పర్వతాలు, సీనియర్ అసిస్టెంట్ మల్లేశ్, వార్డు అధికారులు పాల్గొన్నారు.

సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో పూజలు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల సూర్యగిరి ఎల్లమ్మ తల్లి కొంగు బంగారంలా మారింది. మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో మకర సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారి దర్శనం కోసం భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలనంతరం బోనం సమర్పించుకున్నారు. సామూహిక సత్యానారాయణ స్వామి వత్రాలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, ఈఓ మోహన్‌రావు, పూజారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మవారు

కమనీయం.. గోదాదేవి కల్యాణం

కడ్తాల్: మక్తమాధారం శ్రీ రుక్మిణీ సత్యభామ వేణుగోపాల స్వామి ఆలయంలో గోదా రంగనాథస్వామి కల్యాణ మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాలస్వామి వార్లను పట్టు వస్త్రాలతో అలంకరించి, మంగళ వాయిద్యాల నడుమ ఆలయంలోని కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వేదపండితులు వింజమూరు రామానుజాచార్యుల బృందం వేదమంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కల్యాణ క్రతువును నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు పల్లకీ సేవ చేశారు. మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మాజీ సర్పంచ్ సాయిలు, మాజీ ఎంపీటీసీ సులోచన ఉన్నారు.



సంప్రదాయాలకు ప్రతీక పండుగలు

విశ్వహిందు పరిషత్ దుర్గా వాహిని సంభాగ్ సంయోజక సౌకుంట్ల మాధవి

మహేశ్వరం: పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని జిల్లా విశ్వహిందు పరిషత్ దుర్గా వాహిని సంభాగ్ సంయోజక సౌకుంట్ల మాధవి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు పండుగల యొక్క ప్రాధాన్యత, గొప్పతనం తెలుసుకోవాలన్నారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. నాగిరెడ్డిపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆమె సూచించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. మొదటి బహుమతి గొల్లూరు రితిక, ద్వితీయ బహుమతి సిద్ధోజి పావని, తృతీయ బహుమతి కడల ప్రశాంతిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గావాహిని జిల్లా సంయోజక మిద్దె మినా, మిద్దె సౌందర్య, బీజేపీ నాయకులు చెన్నారెడ్డి, రాజు, కుమార్, శ్రీకాంత్, శివారెడ్డి, పవన్, శ్రీశైలం పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాధవి



మీర్‌పేట: జిల్లెలగూడలో గాలిపటాలతో యువకులు



తుక్కుగూడ: రావిర్యాలలో ముగ్గులు వేస్తున్న మహిళలు

ఘనంగా సంక్రాంతి సంబురాలు

మహేశ్వరం: మండలంలోని పలు గ్రామాల్లో మకర సంక్రాంతి, కనుమ పండుగ సంబరాలను మంగళ, బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. అలాగే చిన్నారులు గాలి పటాలు ఎగురవేస్తూ సందడి చేశారు. పలు గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో కబడ్డీ, ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఇంట్లో రకరకాల పిండి వంటలు తయారు చేసి బంధువులకు పంపిణీ చేశారు.

తుక్కుగూడలో..

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తమ ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులు వేశారు. అందులో గొబ్బెమ్మలు ఉంచి పూజలు నిర్వహించారు. చిన్న, పెద్ద తేడా లేకుండా పంతగులను ఎగురవేసి సందడి చేశారు.

ఎర్రజెండా నీడలోనే పేదలకు న్యాయం

యాచారం: అమరవీరుల పోరాటాల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, పేదల సమస్యలపై రాజీలేని పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య అన్నారు. మండల పరిధి కొత్తపల్లి గ్రామంలో మంగళవారం పాలే నర్సింహ 23వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం గడ్డపై పేదల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసి ఎంతో మంది అమరులయ్యారని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం ఎందరో తమ ప్రాణాలను కోల్పోయారని చెప్పారు. అలాంటి అమరుల ఆశయ సాధనకోసం రాజీలేని పోరాటం చేయాలని సూచించారు. ఎర్రజెండా నీడలోనే న్యాయం జరుగుతుందనే భరోసా పేదల్లో ఉందన్నారు. సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ, నాయకులు జగన్, విప్లవ్‌కుమార్, జంగయ్య, లక్ష్మణ్, పాలే నర్సింహ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న యాదయ్య

పారదర్శకంగా సర్వే చేపట్టాలి

కొందుర్గు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోర్ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లేడ్ చౌదరిగూడ మండల పరిషత్ కార్యాలయంలో మండ ల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. గురువారం నుంచి అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డల జారీ, రైతు భరోసా పథకాల కోసం లబ్ధికారుల ఎంపిక సర్వే చేపట్టాలని సూచించారు. అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో లబ్ధిదారుల ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవాలని పేర్కొన్నారు. తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీఓ హన్మంతు రెడ్డి పాల్గొన్నారు.

'సంక్షేమ'ం బాధ్యత అధికారులదే



ఆమనగల్లు: సమావేశంలో కమిషనర్ వసంత



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి సంధ్యారాణి

- పథకాలు అర్హులకే అందాలి
- ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులు
- నేటి నుంచి కొత్త పథకాల సర్వే

ఆమనగల్లు: ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు నిజమైన అర్హులను గుర్తించాలని ఎంపీడీఓ కుసుమమాధురి, మున్సిపల్ కమిషనర్ వసంతలు సూచించారు. పథకాలను పేద ప్రజలకు అందజేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సిబ్బంది, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 16 నుంచి 20 వరకు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్త రేషన్ కార్డుల అర్హుల కోసం గ్రామాలు, వార్డుల్లో పర్యటించి లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. అనంతరం 21 నుంచి 25 వరకు మున్సిపాలిటీల్లో వార్డు సభలు, గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలని పేర్కొన్నారు. సమావేశంలో తహసీల్దార్ లలిత, వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్, హౌసింగ్ డీఈ సురేశ్, ఏఈ శ్రీనివాస్, ఏఈలు అభిషేక్, తిరుపతయ్య, శరత్, మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు, వార్డు అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న సంక్షేమ పథకాలపై మండల కేంద్రం రైతువేదికలో అధికారులు సమీక్ష నిర్వహించారు. రైతుభరోసా, రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాల గురించి మాట్లాడారు. అర్హుల ఎంపిక తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. 16వ తేదీ నుంచి 20 వరకు అర్హుల ఎంపిక, 21 నుంచి 25 వరకు లబ్ధిదారుల ఎంపికపై గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రత్యేక అధికారి రామేశ్వరి దేవి, తహసీల్దార్ ముంతాజ్, ఎంపీడీఓ సుజాత, ఎంపీఓ విజయ్‌కుమార్ పాల్, ఏఓ శ్రీలత, ఏఈఓలు ఆర్‌ఐ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

యాచారం: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందజేసే బాధ్యత అధికారులదే అని మండల ప్రత్యేకాధికారి సంధ్యారాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమలుపై గ్రామాల ప్రత్యేకాధికారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి, డ్రైనేజీ సమస్యలు లేకుండా చూడాలని, ఇంటి పన్నుల వసూలుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ అయ్యప్ప, మండల వ్యవసాయాధికారి రవినాథ్, ఈజీఎస్ ఏపీఓ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు ఆటల్లో రాణించాలి

- క్రీడాకారులను ప్రోత్సహించాలి
- ఏసీపీ కేపీవీ రాజు

ఇబ్రహీంపట్నం: చదువుతో పాటు ఆటల్లో రాణించాలని, అప్పుడే భవిష్యత్తు బంగారు మయంగా ఉంటుందని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. స్థానిక త్రిశక్తి కాలనీలో మంగళవారం వాలీబాల్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు తమకు ఆసక్తి కలిగిన ఆటల్లో సాధన చేయాలని సూచించారు. సాధనతో లక్ష్యాన్ని సాధించుకోగలుగుతారని పేర్కొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు సామెల్, కాలనీ గౌరవ అధ్యక్షుడు కిష్టయ్య, అధ్యక్షుడు రవి, కార్యదర్శి పురుషోత్తం ఉన్నారు. తుర్కగూడలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మాజీ ఎంపీటీసీ ఏనుగు భరత్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

యాచారంలో..

యాచారం: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ లిక్కి కృష్ణంరాజు అన్నారు. మండల పరిధి నక్కర్తమేడిపల్లి గ్రామంలో నిర్వహించిన టోర్నీలో ఆయన మాట్లాడారు. క్రీడాకారులు తమకు ఆసక్తి కలిగిన ఆటల్లో సాధన చేయాలని సూచించారు. కేవలం క్రికెట్ కాకుండా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో ఆటలపై దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. మాజీ సర్పంచులు బాష, బాల్‌రాజ్‌గౌడ్, శ్రీనువాస్‌రెడ్డి, రమేష్, గణేశ్ పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

ఆమనగల్లు: ఆటల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్.శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండలం ఇస్రాయిపల్లిలో క్రికెట్ టోర్నీ ముగింపులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డితో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. మాజీ సర్పంచ్‌లు వెంకటయ్య, లింగంగౌడ్, నాయకులు జంగయ్య, చంద్రయ్యగౌడ్, శ్రీశైలం, రమేశ్, రాజు, కిరణ్, వెంకటేశ్ పాల్గొన్నారు. తలకొండపల్లి మండలం చుక్కాపూర్‌లో క్రికెట్ పోటీలు ముగిసాయి. విజేతలకు పాండురంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటనర్సు, యాదయ్య, శేఖర్‌రెడ్డి, చంద్రకుమార్, విరేశలింగంలు బహుమతులు అందించారు.



ఇబ్రహీంపట్నం: వాలీబాల్ టోర్నీ ప్రారంభిస్తున్న ఏసీపీ కేపీవీ రాజు

ముగిసిన వాలీబాల్ టోర్నీ

తుర్కయంజాల్: సంక్రాంతిని పురస్కరించుకుని పురపాలక సంఘం పరిధి కమ్మగూడలోని లక్ష్మీనగర్‌లో వాలీబాల్ పోటీలు ముగిసాయి. టోర్నీ నిర్వాహకులైన భజరంగ్ యూత్ మొదటి బహుమతి గెలుచుకోగా.. ద్వితీయ స్థానంలో సుందరయ్యనగర్ కాలనీ నిలిచింది. కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ రమావత్ కల్యాణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ 23వ వార్డు అధ్యక్షుడు రాజు నాయక్ పాల్గొన్నారు.



ఆమనగల్లు: ఇస్రాయిపల్లిలో బహుమతులు అందజేస్తున్న నాయకులు

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలి

శంకర్‌పల్లి: పార్టీ నాయకులు, కార్యకర్తలు మునిసిపాలిటీలో పర్యటించి.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం సూచించారు. మండల పరిధి దొంతాన్‌పల్లిలో నూతనంగా ఎన్నికైన బీజేపీ మండల అధ్యక్షురాలు లీలావతి, మున్సిపల్ అధ్యక్షుడు చెందిప్ప దయాకర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నాని.. బుధవారం ఆయన సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. గడిచిన ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, రాములు, ప్రతాప్‌రెడ్డి, నర్సింహ, బయానంద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



నూతన సభ్యులను సన్మానిస్తున మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం